# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..


9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 240 | వరంగల్ | ఆదివారం, 21 జూన్ 2026 | పేజీలు : 02


## విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్


2










# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

## SIR పై రాజకీయ పార్టీలతో అడిషనల్ కలెక్టర్, ఈఆర్ఓ సమావేశం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (Special Summary Revision SIR) ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని పాలకుర్తి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి (ERO), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిలుపునిచ్చారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్, ఈఆర్ఓ మాట్లాడుతూ ఈ క్రింది ముఖ్యమైన అంశాలను వెల్లడించారు. బూత్ లెవెల్ ఏజెంట్ల (BLA) నియామకం: ప్రతి రాజకీయ పార్టీ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను (BLAs) వెంటనే నియమించి, ఆ జాబితాను అధికారులకు సమర్పించాలి. వీరు స్థానిక బూత్ లెవెల్ అధికారులతో (BLOs) కలిసి ఓటర్ల జాబితా సవరణలో కీలక పాత్ర పోషించాలి. కొత్త ఓటర్ల నమోదు (ఫారమ్ 6) నియోజకవర్గంలో అర్హులైన, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు చొరవ చూపాలి. ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేయాలి. తప్పుల సవరణ మరియు తొలగింపులు (ఫారమ్ 7, ఫారమ్ 8): మరణించిన వారి పేర్లు, ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను (ఫారమ్ 7 ద్వారా) జాబితా నుండి తొలగించేందుకు సహకరించాలి. అలాగే, పేర్లు, ఫోటోలు, చిరునామాల్లో తప్పుల సవరణ కోసం ఫారమ్ 8 సమర్పించేలా ఓటర్లకు అవగాహన కల్పించాలి. పారదర్శకతకు ప్రాధాన్యత: ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ సవరణ ప్రక్రియ ఉద్దేశమని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఇచ్చే క్లెయిములు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.








# విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్

**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరిగొప్పుల మండల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్,గణితంపై గంటపాటు పాఠాలు బోధించారు. శనివారం ఆయన ఆ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసి పాఠాలు బోధించారు. గణితంలో మెలకువలు నేర్పారు, ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడేందుకు ఆయన పలు సూచనలు చేశారు. గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి 15 రోజులకు మాక్ టెస్టులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆహార నాణ్యతలో రాజీ లేదని పాలల్లో నీళ్లు కలిపినా, ఆహారంలో నాణ్యత లోపించినా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి, క్రమశిక్షణతో చదువి జీవిత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా అవకాశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.



# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పసునూరి నవీన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు పంటలకే రైతుబంధు ఇస్తారా మూడు పంటలు ఎందుకు ఇయ్యారు అని అడిగిన రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగకొట్టి రైతులను మోసం చేస్తున్నది నిజం కాదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. పంట సాగు కోసం అప్పులు చేసి, వడ్డీల భారం మోస్తున్న రైతులకు రైతుబంధు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.వానలు మొదలై సాగు పనులు ప్రారంభమైనా, రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేయలేదని అన్నారు. కార్యక్రమంలో వీరమనేని సోమేశ్వరరావు, పాము శ్రీను, బానోత్ మహేందర్ నాయక్, జోగు గోపి, మాచర్ల ఎల్లయ్య, పుస్కూరి కలింగరావు, కటారి పాపారావు, పోశాల వెంకన్న,లకావత్ సురేష్ నాయక్, బొమ్మగాని కొమురయ్య,కారు పోతుల వెంకటయ్య, దొంతమల్ల గణేష్, వెంకట్ నాయక్, కోల నారాయణ, గణపురం సురేష్, గాదెపాక శ్రీను, అజ్మీర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర భట్రాజ సంఘం ఎన్నికలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర భట్రాజ సంఘం (202629) మూడు సంవత్సరాల పాటు కొనసాగే కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నగరంలోని ఇంజాపూర్ రాష్ట్ర సంఘ భవనంలో జరగనున్నాయి. ఈ విషయాన్ని సంఘం రాష్ట్ర అడహక్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు లు శనివారం సాయంత్రం ఎన్నికల నిర్వహణ కమిటీతో కలిసి పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికల అధికారి విడుదల చేసిన ఓటరు జాబితా ప్రకారం తమ కార్యవర్గ సభ్యులతో ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని, సంఘ అభ్యున్నతికి భాగస్వామ్యం కావాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవాలని వారు కోరారు.






# డల్లాస్ లో ఫ్యాక్టరీ పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** అమెరికా డల్లాస్ లో సహజ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీ ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. అమెరికాలోని డల్లాస్ లో సహజ ఆయిల్ పామ్ తయారీ ఫ్యాక్టరీ ని పరిశీలించిన మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు వారితో పాటు పోకర్నా గ్రానైట్ చైర్మన్ గౌతమ్ జీ గారు,ఆటా ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి గారు, BRS రాష్ట్ర నాయకులు NRI ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి క్వార్డెంట్ కంపెనీ CEO వంశీ రెడ్డి, ప్రముఖ వ్యాపారావేత్త కాల్వాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.




# సర్కారు బడిని కాపాడుకుందాం


## సర్పంచ్ బైకాన్ రాజు

**పాలకుర్తివాణి, రఘునాథపల్లి :** గ్రామంలోని హైస్కూల్ను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులు అందరి పైన ఉందని కుర్చపల్లి గ్రామ సర్పంచ్ బైకాన్ రాజు పిలుపునిచ్చారు. గ్రామంలో స్థానికులతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ స్థానికులు గ్రామ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తమ వంతుగా బడిలో చేర్పించాలని సూచించారు. ఒక్కరోజే 20 మందిని తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించారు. ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ,గ్రామానికి చెందిన తోటకూర అనిల్, పులిగిల్ల రాజు,బాత్తుల శ్రీను. బాత్తుల ప్రవీణ్, కాసాని రవికుమార్, వల్లెపు కుమార్,బుర్ర ఎల్ల గౌడ్, బత్తుల సదానందం, చాత్ర బోయిన నరేష్, తదితరులుపాల్గొన్నారు.

# ఉచిత ప్రవేశం..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆరోగ్యమే మహా భాగ్యం లో భాగంగా అశోక్ మహర్షి పుట్టినరోజు సందర్భంగా CHAM జిమ్ Physical Fitness Centre యందు జనగాం జిల్లా పాలకుర్తి మండల యువతీ యువకులకు పదిమందికి నెలపాటు ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నారు. ఈ నెల 30 సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ ద్వారా మీ పేరును నమోదు చేసుకున్న వారికి లక్కీ డ్రా ద్వారా ప్రవేశం కలదు.

వాటితోపాటు ఈ నెల 30 వరకు పేరు నమోదు చేసుకొని అడ్మిషన్ పొందిన వారికి ఫీజులలో



రాయితీలు లభించునాని తెలిపారు. పూర్తి వివరాలకు సంప్రదించండి 9951781959, 9618471213.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341